హైడ్రో పవర్ ప్రాజెక్టుతో గిరిజనులకు ముప్పు
సిపిఎం నేతలు

ప్రజాశక్తి అనంతగిరి: గిరిజనుల మనుగడను దెబ్బతీసే హైడ్రో పవర్ ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్. నాగులు, నాయకులు కె.మొస్య. ఎస్.కొండలరావు లు డిమాండ్ చేశారు గురువారం స్థానిక విలేకరులతో నేతలు మాట్లాడుతూ, రాజకీయ స్వలాభం కోసం స్థానిక చట్టాలను తుంగలో తొక్కి ఎటువంటి ఆమోదం లేకుండా ఏకపక్ష నిర్ణయంతో మండలంలోని టోకురు పంచాయతీ చిట్టంపాడు, పెద్దకోట, పినకోట పంచాయతీల పరిధి రేగులపాలెం, గుమ్మకోట గుజ్జలి ప్రాంతాలలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయన్నారు. ఆయా ప్రాజెక్టులు నిర్మాణానికి అడ్డుకొని తీరు తామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలను వెనక్కు తీసుకోని వారు డిమాండ్ చేశారు.

జిల్లాలో నేరాలు తగ్గుముఖం

ఎస్పి సతీష్ కుమార్

మాట్లాడుతున్న ఎస్పి సతీష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరుటౌన్: అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఈ ఏడాదిలో నేరాల నియంత్రణకు పోలీసు శాఖ తీవ్రంగా కృషి చేసిందని, గతేడాది కంటే ఈ ఏడాది క్రైమ్ రేట్ 27.5 శాతం తగ్గిందని ఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పోలీసు సర్కిల్ కార్యాలయం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఏర్పడిన రోజు నుంచి ఇప్పటివరకు నమోదైన నేరాలు, వాటి వివరాలను ఎస్పి వెల్లడించారు. పాడేరు సిఐ బి.సుధాకర్, సిఐ (స్పెషల్ బ్రాంచ్) హిమగిరితో కలిసి వార్షిక నేర నివేదిక విషయాలు తెలిపారు. ముఖ్యంగా తీవ్రవాదం, గంజాయి, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పోలీస్, సెబ్ యుక్తంగా 339 గంజాయి స్మగ్లింగ్ కేసుల్లో 56,255.5 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 794 మంది ముద్దాయిలని అరెస్ట్ చేశామన్నారు. 664.1 ఎకరాలలో 31,27,500 గంజాయి మొక్కలను ధ్వంసం చేశామని, 7,328 ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలకు రైతులను ప్రోత్సహించామని చెప్పారు. 2021లో 3 హత్యలు జరగ్గా, ఈ ఏడాది ఒక హత్య జరిగిందన్నారు. అలాగే ఈ ఏడాదిలో ఐదుగురు మావోయిస్ట్ లీడర్లను, 16 మంది మిలీషియా సభ్యులను అరెస్టు చేశామని, 38 మంది మావోయిస్ట్ కొరియర్స్ పై బైండోవర్ కేసులను నమోదు చేసామని తెలిపారు. 43 మంది మావోయిస్టులు, 63 మంది మిలీషియా సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారని, 6 చోట్ల మావోయిస్టు డంప్ లను రికవరీ చేయడం జరిగిందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో 228 మంది గ్రామీణ ప్రాంత గిరిజన యువతకు ఉపాధితో కూడిన ఉచిత శిక్షణలను ఇచ్చి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. చింతపల్లి నుండి మారుమూల ప్రాంతం కోరుకొండకు రోడ్డు వేయించి 1లక్ష 92వేలు మందికి బస్ సౌకర్యం కల్పించామన్నారు. సారా, అక్రమ మద్యంపై 1,485 కేసులు నమోదు చేయగా, 899 మందిని అరెస్ట్ చేసి వారి నుండి 15,186.5 లీటర్ల సారా సీజ్ చేయడంతోపాటు 3,87,962 లీటర్ల పులుపును ధ్వంసం చేసామన్నారు. మానవ హత్యలు 24.3 శాతం, రోడ్డు ప్రమాదాలు 18 శాతం తగ్గిందని చెప్పారు. 6 మానవ హత్య కేసుల్లో జీవిత ఖైదు, 6 అత్యాచారం, వరకట్న కేసుల్లో కఠిన కారాగార శిక్షలు విధించడమైందని పేర్కొన్నారు. వాటర్ ఫాల్స్ వద్ద జల మరణాలు 50 శాతం తగ్గాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మణరావు, రంజిత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తోటలు ధ్వంసం చేస్తున్న పోలీసులు

గంజాయి తోటలు ధ్వంసం

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలో దోడిపుట్, మాకవరం పంచాయతీ పరిధి పలు గ్రామాల్లో 42 ఎకరాలల్లో సాగు చేస్తున్న గంజాయి తోటలను ధ్వంసం చేసినట్లు స్థానిక ఎస్సై కే.రవీంద్ర తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు దోడిపుట్, మాకవరం పంచాయతీ పరిధిలో బిడిచంప, రాంపూట్, మాకవరాం, కెందుపుట్ గ్రామాల సరిహద్దు ప్రాంతాల్లో 42 ఎకరాల గంజాయి మొక్కలను పోలీస్, ఏపీఎస్పీ సిబ్బందితో ధ్వంసం చేశారన్నారు. చట్ట వ్యతిరేక కార్యఫలాలకు పాల్పడితే ఎంతటి వారైనా కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో పర్యటనలు చేసి గంజాయి మొక్కలను ధ్వంసం చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. గంజాయి సాగుతో కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడమే కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.అనేత మంది పట్టుబడి జైలు పాలయ్యారని ఆయన అన్నారు.కొంతమంది మాయమాటలు నమ్మి గంజాయి సాగు చేస్తున్నారని, అటువంటి వారి పై దృష్టి సారిస్తున్నామని ఎస్సై తెలిపారు.

డుంబ్రిగూడ: మండలంలోని కొర్రయి పంచాయతీ గ్రామాల్లో సాగు చేస్తున్న ఎకరం గంజాయి పంటను గురువారం స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గంజాయి పంటను సాగు చేసి గిరిజనులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రం చూపిస్తున్న కార్మికులు, అటవీశాఖ అధికారులు

చర్చలు సఫలం
వెదురు కటింగ్ కార్మికులకు ఎఫ్ఎస్ఆర్ ప్రకారం
కూలి రెట్లు పెంపునకు అటవీశాఖ అధికారుల అంగీకారం

ప్రజాశక్తి-చింతూరు

లాంగ్ బేంబో కటింగ్ చేసే కార్మికులకు ఎఫ్ఎస్ఆర్ ప్రకారం కూలీ రేట్లు పెంచాలని 5 రోజులుగా అటవీశాఖ అధికారులతో జరుగుతున్న చర్చలు గురువారం సఫలమయ్యాయి. ఎఫ్ఎస్ఆర్ ప్రకారం కూలి రేట్లు పెంపునకు అటవీ శాఖ అధికారులు అంగీకరించారు. గురువారం తులుగొండ గ్రామంలో తులుగొండ, గొందిగూడెం, దబ్బగూడెం, గోపాలపురం, గొడ్లగూడెం, లక్కవరం, యర్రగొండపాకల గ్రామాల నుండి వచ్చిన బేంబో కటింగ్ కార్మికులు, కార్మిక నాయకులు, ఫారెస్ట్ అధికారులతో చర్చలు చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు పల్లపు వెంకట్, సీసం సురేష్, యర్రంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతం లాగా కింద బేంబో దొరికే పరిస్థితి లేదన్నారు. గుట్టలపైన 200 మీటర్లపై నుండి బేంబో కటింగ్ చేసి తీసుకురావల్సిన పరిస్థితి ఉందని దీనితో కార్మికులు చాలా శ్రమ చేయవలసి వస్తుందని చెప్పారు. ఏఫ్ఎస్ఆర్ 2022-2023 ప్రకారం కూలీ రేట్లు ఇచ్చి కూలీల శ్రమకు తగిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతం కంటే కూలీ రేట్లు పెంచి ఇస్తామని, ఏఫ్ఎస్ఆర్ను అమలు చేస్తామని ఫారెస్టు అధికారులు చెప్పడంతో అందరు అంగీకరించి అగ్రిమెంట్ చేయడం జరిగింది. ఒప్పందం పత్రం పై ఫారెస్ట్ అధికారులు, కార్మికులు,కార్మిక నాయకులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు శేఖర్, వెంకటేష్, కార్మిక నాయకులు చిన్నయ్య, కార్మికులు రత్తయ్య, కన్నయ్య, సింగయ్య, ఎర్రయ్య, కాంతారావు, దూలయ్య, బజారు, బ్రాహయ్య, లక్ష్మయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు గిట్టుబాటు ధర

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-పాడేరు టౌన్: కాఫీ రైతులకు గిట్టుబాటు ధరలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జికె వీధి, చింతపల్లి, పాడేరు, జి.మాడుగుల మండలాల ఎఇఒలు, హార్టీకల్చర్ కన్సల్టెంట్లు, కాఫీ లైజన్ వర్కర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారపుసంతల్లో కాఫీ లైజన్ వర్కర్లు పర్యటించి తక్కువ ధరకు కాఫీ కొనుగోలు చేసే దళారీలను, మధ్యవర్తులను నిరోధించాలని ఆదేశించారు. లైజన్ వర్కర్లు సంతల్లో పర్యటించకుండా అలసత్వం ప్రదర్శిస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. సంతల్లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పర్యటించకపోతే జీతం కట్ చేస్తామని చెప్పారు. రైతులకు కాఫీ క్రయ విక్రయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కాఫీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి కాఫీ రైతుల వివరాలు, కాఫీ పంట దిగుబడులు రిజిష్టర్లులో నమోదు చేయాలని స్పష్టం చేసారు. పార్చిమెంట్ కాఫీకి రూ.290లు, చెర్రీకి రూ.180లు, ఫ్రూటికి రూ.50లు రైతుకు అందాలని అన్నారు. చింతపల్లి మాక్స్ సంస్థకు కాఫీ ఫ్రూట్ విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పర్యటించాలని, కాఫీ ధరలపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కాఫీకి గిట్టుబాటు ధర అందించే బాధ్యత కాఫీ లైజన్ వర్కర్ల పైనే ఉందన్నారు.

కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్ మాట్లాడుతూ చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్ 5 వేల మెట్రిక్ టన్నులు పల్పింగ్ లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. లక్ష్య సాధనకు కాఫీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. చింతపల్లి మండలంలో 3వేలు, జికె వీధి 1500లు, జి.మాడుగుల 500 మెట్రిక్ టన్నుల కాఫీ ఫ్రూట్ సేకరించాలని చెప్పారు. మిగిలిన మండలాల నుండి 500 మెట్రిక్ టన్నుల కాఫీ ఫ్రూట్ సేకరించాలని చెప్పారు. చింతపల్లిలో ఏర్పాటు చేసిన కాఫీ ఎకోపల్పింగ్ యూనిట్‌కు రోజుకు 60 నుండి 70 మెట్రిక్ టన్నుల కాఫీ పల్పింగ్ చేసే సామర్ధ్యం ఉందన్నారు. ఈ సమావేశంలో కాఫీ ఎఇఒ అప్పలనాయుడు, కాఫీ కన్సల్టెంట్లు, ఎఇఒలు, లైజన్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థుల మరణాలు

మాట్లాడుతున్న ఎంఎం శ్రీను

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల వసతి గహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముంచంగిపుట్టు మండలం వనాగుమ్మ పంచాయతీ పనస గ్రామంలో విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరిపించి బాద్యులైనా వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులకు ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పాంగి భీమరాజు మాట్లాడుతూ, విద్యార్థుల మృత్యువాతపై ఐటీడీఏ పీఓ సరైన సమాధానం చెప్పాలన్నారు.ఐటీడీఏ పీవోను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు.పాడేరు, జి.మాడుగుల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మృతిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కుళాయిలను ప్రారంభిస్తున్న సర్పంచ్ పూనెం సరోజిని

తాగునీటి కుళాయిలు ప్రారంభం

ప్రజాశక్తి-వీఆర్.పురం

మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధి పెట్ట బచ్చయ్యవీధిలో తాగునీటి కుళాయిలను ఆ గ్రామ సర్పంచ్ పూనెం సరోజిని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పెట్ట బుచ్చయ్య వీధి నుండి సంతపాకల చెరువు వరకు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామంలో వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ శివ ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కుంజా తరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షలో ప్రజా సంఘాల నేతలు

కొనసాగిన ప్రజా సంఘాల దీక్ష

ప్రజాశక్తి -పాడేరు: ఐటీడీఏ ఎదుట గిరిజన విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ, ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 11వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ కె. రాధాకృష్ణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, కో కన్వీనర్ ప్రభుదాస్ మాట్లాడుతూ, ఐటిడిఎ పివోను సరెండర్ చేయాలని చేస్తున్న దీక్షలకు ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. 11 రోజులైనా అధికారుల్లో స్పందన కరువైందని విమర్శించారు. గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారం పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని విమర్శించారు. పిఓ నిర్లక్యంతోనే గిరిజన విద్యార్థులు మృత్యువాత పడుతున్నారన్నారు. పాడేరు తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎస్. దోని అనే విద్యార్థి మృత్యువాత పడ్డాడని, అదే పాఠశాలలో అధికారులు సంబరాలు చేస్తున్నారని, ఇది అధికారుల తీరుకి నిదర్శనమని విమర్శించారు. గిరిజన విద్యార్థుల వరుస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరపాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. పెదబయలు మండల తహశిల్దార్ మృతి పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, చిన్నారావు, లతాకుమారి తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రగ్గుల పంపిణీ

రగ్గులు ఇస్తున్న సురేంద్ర, డైరెక్టర్

ప్రజాశక్తి -అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సావిత్రిదేవి బన్సాల్ చారిటబుల్ ట్రస్ట్ (కలకత్తా) సహకారంతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం 1300 మంది విద్యార్థులకు రగ్గులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సావిత్రి దేవి బన్సల్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సాముల్ కుమార్ బన్సల్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ,జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా సావిత్రి దేవి బన్సల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచితంగా రగ్గులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సావిత్రి దేవి బన్సల్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కె ప్రమీల, గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న, నాయకులు కె.రామారావు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, ఉమెన్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చలపతి, వార్డెన్లు వైకుంఠరావు, విజయపాల్గొన్నారు.

గుండాల ఇసుక రీచ్‌ను మూసేయాలని ఆందోళన

గుండాల ఇసుక రీచ్‌లో ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, స్థానికులు

ప్రజాశక్తి-ఎటపాక

ఏజెన్సీ చట్టాలు తుంగలోకి తొక్కి, పీసా గ్రామసభ ఆమోదం లేకుండా జెపి సంస్థ నిర్వహిస్తున్న గుండాల ఇసుక క్వారీని తక్షణమే మూసివేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ఇసుక క్వారీ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఐవి మాట్లాడుతూ కనకదుర్గ సొసైటీ వారికి లీజుకిస్తున్నట్టు గ్రామసభ తీర్మానం పొంది, జేపీ సంస్థ క్వారీ ఎలా నిర్వహిస్తుందని ప్రశ్నించారు. తక్షణమే ఇసుక రీచ్‌ను మూసివేసి, నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్నూలు, విజయవాడ వేబిళ్ళతో తెలంగాణలోని హైదరాబాద్‌కు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని విమర్శించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి ఉండగా, జేపీ సంస్థ ప్రజల సంపాదనను కొల్లగొడుతుందన్నారు. జెసిబితో ఇసుక తవ్వకాలు చేసి లోడ్ చేస్తున్నారని తెలిపారు. ఇన్ని ఉల్లంఘనల్లు చేస్తున్నా ప్రభుత్వం యంత్రాంగం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ఉన్నతాధికారులు ఇసుక క్వారీపై దృష్టి పెట్టి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక క్వారీని మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేగల మాధవరావు కాక అర్జున్ పులుసు బాలకృష్ణ, సోయం వీరమ్మ, గద్దల హుస్సేన్, ఆకిశెట్టి రాము, నూతల పాటి సుధాకర్, బండారు స్టాలిన్, బండారు సూర్యకుమారి, తోట శ్రీను, తాటి అశోక్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే ఐటిడిఎను ముట్టడిస్తాం

సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి కిరణ్

స్థానికులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కిరణ్

ప్రజాశక్తి - రంపచోడవరం

సమస్యలను పరిష్కరించకుంటే ఐటిడిఎను ముట్టడిస్తామని సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ హెచ్చరించారు. మండలంలోని కాకవాగ గ్రామంలో రోడ్లను ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చేలకవీధి, వెట్టిచేలకలు, దబ్బవలస, పిరుకొండ, చింతలగూడెం గ్రామాలకు నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ పాంతంలో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం గాని, అధికారులు గాని ఏమాత్రం పట్టించకపోవడం బాధాకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే రహదారికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి, దాని నిర్మాణం, నిధులు కోసం పట్టించుకోరా? అని ప్రశ్నించారు. అనేక గ్రామాల్లో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, వాటిని పట్టించుకునే నాధుడే లేడన్నారు. చాలా గ్రామంలో గిరిజనులు సాగుచేస్తున్న కొండ పోడు భూములకు పట్టా ఇవ్వలేదని, ఒక్క పక్క ప్రభుత్వం అందరికి పట్టాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాలు వీధి దీపాలకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.వాణిశ్రీ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సిరిమల్లిరెడ్డి, సహాయ కార్యదర్శి ఇర్ప అజయ్, టి.శ్రీను, విద్యాసాగర్, జనసేన నాయకులు కుర్ల రాజశేఖరరెడ్డి, సుర్ల అదిరెడ్డి, సోడి బాపన్నదొర, రామిరెడ్డి, పండు రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బొజ్జి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1న వివిధ రకాల పోటీలు

ప్రజాశక్తి-కొయ్యూరు

నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న మండల కేంద్రంలో ముగ్గులు, పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలికి, నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే ఈ సమయంలో యువతలో ఉత్సాహాన్ని నింపడమే లక్ష్యంగా నిర్వహించే ఈ పోటీల్లో విద్యార్థులు, చుట్టు పక్కల గ్రామాల యువత పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

ఐటిడిఎ పిఒకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

తారురోడ్డు నిర్మించాలని పిఒకు వినతి
తాత్కాలిక రహదారికి నిధులు మంజూరుపై సిపిఎం కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కూనవరం

మండలంలోని గండికొత్తగూడెం గ్రామానికి తాత్కాలిక రహదారికి నిధులు మంజూరు చేయడంపై ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిని గురువారం సిపిఎం నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వతంగా తారు రోడ్డు నిర్మాణం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ రోడ్డు సరిగా లేక గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యాన పలు ధర్నాలు, ఎన్నో వినతి పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. తమ కృషి ఫలితంగా ఇటీవల నిధులు మంజూరు చేశారని తెలిపారు. తాత్కాలికంగా రహదారి వల్ల సమస్య పునరావృతం అవుతుందని, దానికి శాశ్వత పరిష్కారంగా తారు రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదర్కూర్ సర్పంచ్ మడకం నాగమణి, మాజీ ఎంపీటీసీ మేకల నాగేశ్వరరావు, తమ్మయ్య, లచ్చయ్య, సిపిఎం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కొయ్యూరు

చింతపల్లి మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా ఇటీవల నియమితులైన జైతి రాజులమ్మకు మండలంలోని రావణాపల్లి సచివాలయ సిబ్బంది గురువారం ఆమె స్వగ్రామం నల్లగొండలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజులమ్మను కలిసిన వారిలో రావణాపల్లి పంచాయితీ కార్యదర్శి రజని, వీఆర్వో లక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ గౌతమి, ఏఎన్ఎం పాప, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోమరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ, వీహెచ్ఏ హరి, మహిళా పోలీస్ రమణమ్మ, వెటర్నరీ అసిస్టెంట్ శివకుమార్ ఉన్నారు.

రాజులమ్మకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సచివాలయం సిబ్బంది

పిహెచ్‌సిలో పరిశీలిస్తున్న జమల్‌భాష

మాతా శిశు మరణాలను అరికట్టాలి

డిఎం అండ్ హెచ్‌ఓ జమాల్ భాషా

ప్రజాశక్తి-దుంబ్రిగూడ: మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం అల్లూరి జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓ జమల్ భాష అకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన బర్త్ వేయిటింగ్ హోమ్‌ను సందర్శించి పిహెచ్ సిలో సుఖ ప్రసవాలు అధికంగా జరుపుతున్నందున సంతృప్తి వ్యక్తం చేశారు. పిహెచ్‌సిలో వార్డులను తనిఖి చేసారు. మందుల నిల్వల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మాతాశిశుమరణాలను అరికట్టేందుకు కాన్పునకు సిద్దంగా ఉన్న గర్భిణిలను గుర్తించి సకాలంలో ఆసుపత్రులకు లేదా బర్త్ వెయిటింగ్ హాల్‌లలో చేర్పించి సుఖప్రసవాలు జరిపేటట్లు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు, సిబ్బందికి సూచించారు. రికార్డులని పరిశీలించారు. ఆర్ సిహెచ్ పోర్టల్లో వివరాలను విధిగా నమోదు చేయాలని, మాతా శిశు మరణాలను అరికట్టుటకు గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యాకర్తలు సంయుక్తంగా అవగాహన కలిపించాలని తెలిపారు.పిహెచ్‌సి పరిధిలో జ్వరం లక్షణాలతో బాదపడుతున్న రోగులను గుర్తించి వారి నుండి రక్తపూతలను సేకరించాలని, మలేరియా నిర్ధారణ అయిన వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది తమ పి.హెచ్.సి పరిధి స్కూల్‌లను సందర్శించి విద్యార్థినులకు పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, అనీమియా నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు. మలేరియా, డయేరియా, డెంగు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాలలో వైద్యశిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రేమ, రాంబాబు, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, జిల్లా టిబి పర్యవేక్షకులు వి.కిరణ్ పాల్గున్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఫాల్గుణ

కన్వీనర్లు, వాలంటీర్లు కలిసి పనిచేయాలి

ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

ప్రజాశక్తి-దుంబ్రిగూడ: వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైసిపి పంచాయతీ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు కలిసి పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెప్పారు. మండలంలోని అరకు సంత బయలు గ్రామం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో గురువారం వైసిపీ పంచాయతీ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవరత్న పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకంలో లబ్ధి చేకూరుస్తుందన్నారు. వీటిపై పంచాయతీ కన్వీనర్లు, వాలంటీర్లు ప్రజల్లో అవగాహన విస్తతంగా పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.ఈశ్వరి, జెడ్పిటిసి సిహెచ్ జానకమ్మ, సర్పంచ్ శారద, వైసిపి నాయకులు, గ్రామ వాలంటీర్లు, పంచాయతీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా గిరి విజ్ఞాన సంబరాలు

ప్రజాశక్తి-పాడేరు టౌన్: గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో టిడబ్ల్యూ డిడి ఐ. కొండలరావు ఆధ్వర్యంలో స్థానిక తలారిసింగి జిటిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల (బాలురు) వేదికగా నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలు-2022 రెండో రోజు గురువారం సందడిగా సాగాయి. పాడేరు ఏజెన్సీ వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల ఆలోచనలు అమోఘం. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సుమారు 11 వందల మంది విద్యార్థులు తయారు చేసిన 577 వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. సందర్శకులకు అవి ఎలా పనిచేస్తాయి..వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి విద్యార్థులు ఉత్సాహంగా వివరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇక్కడికి వచ్చి ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. గిరిజన విద్యార్థులు తమదైన శైలిలో వినూత్నంగా, సృజనాత్మకంగా తమ ప్రతిభను చాటుకున్నారు. నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. సంబరాల్లో భాగంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. వివిధ సాంస్కతిక ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేస్తున్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు, క్రీడాకారులకు మూడో రోజున బహుమతులు ప్రధానం చేస్తామని. ఎటిడబ్ల్యూఒ ఎల్.రజిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ సీనియర్ నేత, స్థానిక పాఠశాల హెచ్‌ఎం రీమలి జాన్, పలాసి కృష్ణారావు, హెచ్‌ఎంలు పూర్ణచంద్రరావు, బావరాజు అప్పారావు, ఎం.బాలరాజు, టి.నాగేశ్వరరావు, పలాసి ప్రసాద్, జివివి ప్రసాద్, ఎం.గంగాభవాని, రూపావతి, పిడిలు ఎస్.సింహాచలం, ఎస్.రాజబాబు, పి.పూర్ణరాజు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి వినతులు

కాంతిలాల్ ధండేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పాడేరు: గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థుల మరణాలు అరికట్టి, విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించాలని పాడేరులో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ ధండేకు గురువారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రభుదాస్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్, గిరిజన సమాఖ్య నాయకులు కె.రాధాకష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల మరణాలపై నిర్లక్ష్యం వహించిన ఐటిడిఎ పిఓ ను సెరెండర్ చేయాలన్నారు. గిరిజన విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలని కోరారు. పెరిగిన నిత్యావసర ధరలకు అణుగుణంగా మెస్ చార్జీలు పెంచి, మెను సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గిరిజన విద్యా సంస్థల్లో ప్రజా సంఘాలు ప్రవేశాన్నీ నిషేదిస్తూ జారి చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలన్నారు. ఇంటర్, డిగ్రీ పరీక్షల ఫీజులు ఐటిడిఎ చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్స్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు చిన్నారావు, లతాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రతకు సిఐటియు వినతి

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:అల్లూరి సీతారామ రాజు జిల్లాలో గిరిజన సంక్షేమ గురుకులాల పాఠశాల, కళాశాలల హాస్టల్‌లలో పని చేస్తున్న బోధన నేతర సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అరకువేలి పర్యటన నిమిత్తం వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండేకి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, ఏపీ గురుకులాల బోధన నేతర సిబ్బంది సంఘం నాయకులు పి.కొండలరావు, కె.బుద్ధు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలో అక్రమ కట్టడాలు అరికట్టాలని గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కే.రామారావు, టి.కృష్ణారావు డిమాండ్ చేశారు. స్థానిక విలేకర్లతో వారు గురువారం మాట్లాడుతూ, అక్రమ కట్టడాలపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా నిమ్మకు నీరెత్తినట్టుగా రెవిన్యూ అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజా ప్రతినిధులు స్పందించి 2న జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించి అక్రమ కట్టడాలు తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమ కట్టడాలు నిర్మాణాలు చేసుకుంటూ పోతే గిరిజనుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. 1/70 చట్టం పట్టిష్టంగా అమలు చేయాలని, లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

నేరాలు ఘోరాలు

అదుపు తప్పిన బైక్ : ఒకరు మృతి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలో వనుగుపుట్టు సమీపాన బైక్ అదుపుతప్పి కల్వర్టునున ఢీ కొనడడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు కథనం మేరకు..వనుగు పుట్టు గ్రామ సమీపాన బైక్ అదుపుతప్పి కల్వర్టును వర్టు గోడ కు ఢీసుజనకోటకు చెందిన కరింగియా లైకొన్ తాపీ మేస్త్రి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ముంచంగిపుట్టు ప్రాంతంలో మేస్త్రి పనులకు వెళ్లి వచ్చేవాడు. బుధవారం మేస్త్రి పని లేక మధ్యాహ్నం బయటకు వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరి వెళ్లాడు. వనుగు పుట్టు గ్రామ సమీపాన బైక్ అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు.

ఐటిడిఎ కోర్టు కేసుల విచారణ వాయిదా

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఈనెల 30న ఐటిడిఎలో నిర్వహించాల్సిన కోర్టు కేసుల విచారణను అనివార్య కారణాలతో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 27న ఐటిడిఎ కోర్టును నిర్వహిస్తామని తెలిపారు. కక్షి దారులు మార్పును గమనించాలని సూచించారు.

మంచి మార్గంలో నడవాలి

ప్రజాశక్తి-హుకుంపేట:సాటి మనిషికి సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ పండుగ అని పాస్టర్ రెవరెండ్ డాక్టర్ సిహెచ్. దైవ కృప సూచించారు. మండలంలోని గత్తుం పంచాయతీ చీకటిపుట్టు గ్రామంలో స్థానిక పాస్టర్ మాలన్న ఆధ్వర్యంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా పిల్లలు ప్రత్యేక గీతాలు ఆలపించారు. రెవరెండ్ సిహెచ్. దైవ కృప ప్రసంగించారు. క్రీస్తును స్వీకరించిన వారు చెడు వ్యసనాలు విడిచి ప్రేమ, శాంతి, దయ గుణం కలిగి ఉండాలన్నారు. పాస్టర్ కే.యోహన్ నిరుపేదలకు 20 రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ పి.బెంజిమెన్, పి.ప్రకాష్, రామన్న పాల్గొన్నారు

ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలకు వినతి

ప్రజాశక్తి-అరకులోయరూరల్: మస్టర్ వేయకుండా గిరిజనులకు అన్యాయం చేసిన మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ దండబాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపిడివో వెంకటేష్ కు గురువారం గ్రామస్థులు, గిరిజన సంఘం నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ, అక్టోబర్, నవంబర్ నెలలో పని చేసిన 42 మంది లబ్ధిదారులకు మస్టర్ జనరేట్ చేయకుండా నిర్లక్ష్యం చేసి బిల్లులు రాకుండా చేశారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులకు మాత్రం పని చేయకుండా మస్టర్ వేసి పేమెంట్ తీసుకున్నారని చెప్పారు. రెండు నెలలు కష్టపడి పని చేసిన వారికి మస్టర్ జనరెట్ చేయకుండా ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్ తమకు అన్యాయం చేస్తున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సిహెచ్ ప్రసాద్, కృష్ణకుమార్, బాబురావు, ఆనంద్, శ్రీను, అప్పలరాజు, దయానిది, సీపీఎం మండల కార్యదర్శి కె.రామారావు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతి పత్రం అందిస్తున్న నేతలు, గ్రామస్తులు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మండల సభలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి

ప్రజాశక్తి - రంపచోడవరం

మండలంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఎంపిపి బంధం శ్రీదేవి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వెంటనే స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని కోరారు. ప్రతి గ్రామంలో నిరంతరం కరెంటు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమైస్య లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, బోర్లు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి. వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండ కుమారి, ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు కె.లక్ష్మణరావు, ఎన్.రమేష్, డాక్టర్ నరేష్, సిడిపిఒ సంధ్యారాణి, ఎంఇఒ కెవి సత్యనారాయణ దొర, డిఎల్‌పిఒ జాన్ విల్టన్, సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థాయి మరిచి విమర్శలు చేస్తే సహించం

ప్రజాశక్తి-కొయ్యూరు

జెడ్పీటీసీ వారా నూకరాజు స్థాయి మరిచి చేస్తున్న విమర్శలను సహించేది లేదని జనసేన పార్టీ నాయకులు సంపూరు గంగులయ్య అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌ను విమర్శించే స్థాయి నూకరాజుకు లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే జి.దేముడు చలవతో రాజకీయంగా ఎదిగి, నేడు అధికార దాహంతో వైసీపీలో చేరిన నూకరాజు గిరిజనుల భూములు లాక్కొని భూ బకాసురుడుగా మారాడన్నారు. నూకరాజు జెడ్పీ సమావేశాలకు హాజరై ఎవరితో భూ లింకులు పెట్టుకున్నారో తెలుసని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన మండల నాయకులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న సర్పంచ్, సిపిఎం నేతలు

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధి ఉమ్మడివరం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిక్కాల రామారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీలేరులో పందుల స్వైర విహారం

చెత్తాచెదారాలతో దుర్గంధం

ప్రజాశక్తి -సీలేరు

జీకే వీధి మండలం సీలేరులో పందులు విచ్చలవిడిగా గ్రామ పరిసర ప్రాంతాల్లో స్వైర విహారం చేస్తున్నాయి. పందుల వలన చిన్నారులకు మెదడు వ్యాపు వ్యాధి సోకుతుందని, వాటి నివారణకు స్థానిక పంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజు సీలేరు పురవీధుల్లో ఊడ్చిన చెత్తాచెదారాలు వ్యర్థాలను గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం సమీపంలో వేస్తుంటారు. దాని నుంచి వచ్చే దుర్వాసనతో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వ్యర్థాలు పడవేసిన చోటే పందులు గుంపులు గుంపులుగా తయారై వీర విహారం చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. పందులు యజమానులు ఊరు బయట దూర ప్రాంతంలో పందులను పెంచుకోవాల్సి ఉంటుందని, అందుకు విరుద్ధంగా ఇష్టా రాజ్యాంగ ఊర్లోనే పందులు పెంపకాలు చేపడుతున్నారు. పర్యాటక ప్రాంతంగా సీలేరు పేరుగాంచగా, గ్రామ సచివాలయం సమీప రహదారి నుండే రెగ్యురేటరీ మెయిన్ డ్యామ్ తదితర సుందర దశ్యాలు తిలకించేందుకు ప్రతిరోజు పర్యాటకులు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తారు. చెత్తాచెదారాలతో పాటు వ్యర్థాలు కూడా అక్కడే పడవేయడంతో దుర్వాసన రావడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా కార్యదర్శి శ్రీనివాస్ చర్యలు చేపట్టి సచివాలయ సమీపంలో చెత్తాచెదారాల్లో పడవేయకుండా దూర ప్రాంతానికి తరలించాలని, పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామ సచివాలయం సమీపంలోనే డంపింగ్ చేస్తున్న చెత్తాచెదారం

చెత్తను చిందర వందర చేస్తున్న పందులు, కుక్కలు

సమరశీల పోరాటాలకు కార్మికుల సన్నద్ధత

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ప్రభుత్వ విధానాలతో కార్మిక వర్గానికి జరుగుతున్న అన్యాయాలను వివరించి, వారిని సమరశీల పోరాటాలకు సన్నద్ధమయ్యేలా చైతన్యపరచడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక చైతన్యయాత్ర జీపుజాతాలను నిర్వహిస్తున్నామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు అన్నారు. జనవరి 2 నుంచి 4 వరకు భీమవరంలో సిఐటియు 16వ రాష్ట్రమహాసభల నేపథ్యంలో సిహెచ్.నర్సింగరావు నేతృత్వం వహిస్తున్న జీపుజాతా గురువారం కూర్మన్నపాలెం వచ్చిన సందర్భంగా ఉక్కు ప్రయివేటీకరణ వ్యతిరేక రిలే దీక్షల శిబిరం వద్ద మాట్లాడుతూ, రాష్ట్రమహాసభల వేదికగా స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కేంద్రానికి హెచ్చరిక పంపిస్తామన్నారు. కేంద్రం విధానాలను సమర్థిస్తూ, రాష్ట్రంలో కార్మిక వ్యతరేక సంస్కరణలను వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కార్మికులను కనీసం ప్రశ్నించలేని విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న రాష్ట్ర సిఐటియు ఉపాధ్యక్షురాలు బేబీ రాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల సిఐటియు మహాసభల్లోనూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికవర్గం పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ దిశగా పోరాటాలపై అవగాహన పెంచుకొని సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కార్మిక, ప్రజాసంఘాల విశాఖ నగర జెఎసి కన్వీనర్ ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ రానున్న నూతన సంవత్సరం, భోగి, సంక్రాంతిలతోపాటు గ్రామ దేవత పండగల్లో ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలను కలుపుకునే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, వైటి దాస్, విళ్ళ రామ్మోహన్ కుమార్, డివి రమణారెడ్డి, సిహెచ్ సన్యాసిరావు, పరంధామయ్య, డేవిడ్, దాలినాయుడు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర సిఐటియు మహాసభలు దిగ్విజయంగా జరగాలని, దీనిలో కార్మిక వ్యతిరేక విధానాలపై మరింత సమరశీల పోరాటాలు రూపకల్పన జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెఎం శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కుమార మంగళం స్టీల్ సిఐటియు ప్రధానకార్యదర్శి యు రామస్వామి, నాయకులు జె అయోధ్యరామ్, పి శ్రీనివాసరాజు, ఎన్ రామారావు, ఒవి రావు, స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు నీరుకొండ రామచంద్రరావు, జె రామకృష్ణ, స్టీల్ సిఐటియు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నేత నర్సింగరావు

రంగురాళ్ల తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-కొయ్యూరు

రంగురాళ్ల తవ్వకాలు చేపడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మంప ఎస్సై లోకేష్ కుమార్ హెచ్చరించారు. ఇప్పటికే కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో బాలరేవుల, లోయలపాలెం, జువ్విరేవుల, నూకరాయితోట తదితర గ్రామస్తులకు రంగురాళ్ల తవ్వకాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించామని చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు.

ఎస్ఐ లోకేష్‌కుమార్

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపిటిసి, సర్పంచ్ , హెచ్‌ఎం

ప్రజాశక్తి-కొయ్యూరు

మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు గురువారం డౌనూరు ఎంపిటిసి బిడిజన అప్పారావు, సర్పంచ్ పొట్టిక బావని, హెచ్‌ఎం ప్రభుదాస్, ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూలపేట సర్పంచ్ వెంకటలక్ష్మి, పొట్టిక పోతురాజు, సురేష్ పట్నాయక్, పెట్ల గాంధీ, ఉల్లి రామ్మూర్తి, దారమల్లేశ్వరావు, శివ, పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే ఉక్కు ప్రయివేటీకరణకు అడ్డుకట్ట

ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న సత్యవతి

ప్రజాశక్తి- గాజువాక : అవిశ్రాంత పోరాటం, త్యాగాలతో నిర్మించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు ఆపాలంటే ఐక్యపోరాటాలు అవసరమని ఐద్వానేతలు పిలుపునిచ్చారు. అఖిల భారత ఐద్వా మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గురువారం గంగవరం గాంధీ బొమ్మ జంక్షన్, పెదగంట్యాడ హెచ్‌బి కాలనీ కూడలిలో ఐద్వా పతాకావిష్కరణలు చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వై సత్యవతి మాట్లాడుతూ, ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటంలో మహిళలు, నిర్వాసితులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా స్టీల్‌జోన్ కార్యదర్శి పి వేణు, ఐద్వా నేతలు వై సంధ్య, సిహెచ్ రేణుక, కె.లక్ష్మి పాల్గొన్నారు.